క్లుప్తంగా

పొగమంచుతో తిప్పలు



మంచుతో నిండిపోయిన ముప్పవరం జాతీయ రహదారి

జె.పంగులూరు: మండలంలో బుధవారం ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగ మంచు ఏర్పడింది. దారి కనపడక వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొన్నారు. కొంత మంది వాహనదారులు రోడ్డు మార్జి న్‌లో గంటల కొద్దీ ఆగారు. ఉదయం 8 గం టల వరకు కూడా సూర్యుని జాడ కనిపంచ లేదు. మంచులో వాహన దారులు జాగ్రత్తగా ఉండకపోతే ప్రమాదాలు తప్పవు.

రెండు బైక్‌లు ఢీ.. నలుగురికి గాయాలు



తీవ్ర గాయాలైన రవీంద్రను వైద్యశాలకు తరలిస్తున్న దృశ్యం

మేదరమెట్ల: ఎదురెదురుగా వచ్చిన మోటారు బైకులు ఒకదానినొకటి ఢీ కొన్న సంఘటనలో బైకులపై ఉన్న నలుగురు వ్యక్తులకు గాయాలు అయిన సంఘటన కొరి శపాడు మండలం మేదరమెట్ల సోమవర ప్పాడు వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. తెనాలికి చెందిన వద్దు రవీంద్ర పండుగకు తాతగారి ఊరైన రావినూతలకు వచ్చాడు. తాత అంకయ్యతో కలిసి మోటారు బైకుపై మేదరమెట్ల గ్రామం వైపు వస్తున్నాడు. అదే సమయంలో మేదరమెట్ల వైపు నుంచి దైవా లరావూరు వైపుకు బైకుపై ఇద్దరు వ్యక్తులు అతి వేగంగా వెళుతూ ఎదురు వస్తున్న బైకును ఢీ కొన్నారు. దీంతో ఇద్దరికి తీవ్రగా యాలు కాగా మరో ఇరువురికి స్వల్ప గాయాలు అయినట్లు , గాయపడిన వారిని ఒంగోలు రిమ్స్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

చేతిరాత విజేతలకు బహుమతి ప్రదానం



చేతి రాతలో ప్రథమ బహుమతి అందుకుంటున్న తేళ్ళ పునీత్ సాయి

పర్చూరు (చినగంజాం): తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పండుగ సందర్భంగా నాగులపాలెంలోని వెంకటేశ్వర కల్యాణ మం డపంలో నిర్వహించిన చేతిరాత పోటీల్లో స్థానిక శాతవాహన హైస్కూల్ విద్యార్థి తేళ్ళ పునీత్‌సాయికి ప్రథమ బహుమతి లభించి నట్లు నిర్వాహకులు రావి శ్రీనివాసరావు, చాగంటి నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. బండారు ప్రసన్నకు రెండో బహు మతి, బండారు సారికకు మూడో బహుమతి లభించినట్లు తెలిపారు. 6 వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు తెలుగు, ఇం గ్లిషు మీడియంలో పోటీలను నిర్వహించారు. ఇంగ్లిషు మీడియంలో తోకల మధురిమకు మొదటి బహుమతి, తేళ్ళ ఉషా తన్మయ్‌కు ద్వితీయ బహుమతి, ఊట్ల శ్రీ వైష్ణవికి తృ తీయ బహుమతి లభించినట్లు నిర్వాహకులు వివరించారు. న్యాయనిర్ణేతలుగా చాగంటి సామ్రాజ్యం, పి. శ్రీనివాసరావు, తుర్లపాటి సాంబశివ ప్రసాద్ వ్యవహరించారు.

కోడిపందెం నిర్వాహకుల అరెస్ట్

సంతమాగులూరు (అద్దంకి రూరల్): మండ లంలోని చవిటిపాలెంలో బుధవారం కోడి పందేలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎస్సై ఎం. పట్టాభిరామయ్య అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

చీరాలలో సినీఫైట్ మాస్టర్ల సందడి



అనాథాశ్రమంలో ఫైట్ మాస్టర్లు

చీరాల: సినీ ఫైట్‌మాస్టర్లు రామ్‌లక్ష్మణ్, వెం కట్ బుధవారం చీరాలలో సందడి చేశారు. స్థానిక హరిప్రసాద్‌నగర్‌లోని కోటయ్య అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కొద్దిసేపు గడిపారు. అనంతరం వారికి అల్పాహారాన్ని అందించారు. సంపాదనలో కొంత భాగాన్ని పేదల కోసం వెచ్చించడం ఎంతో సంతృప్తినిస్తుందని రామ్‌లక్ష్మణ్ అన్నారు.

ఆనందాల కాంతి సంక్రాంతి



బల్లికురవ: కొణిదెనలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి గ్రామోత్సవం



చినగంజాం: భావన్నారాయణ స్వామి, చిదంబరేశ్వరస్వామి ఊరేగింపు



మార్టూరు: రాజుపాలెం చెరువులో..



పంగులూరులో దేవతా మూర్తుల వేషధారణతో స్వామి వారి గ్రామోత్సవంలో నాట్యం చేస్తున్న దృశ్యం



పంగులూరు: శ్రీ భీమలింగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు



మార్టూరు: వ్యవసాయ మార్కెట్ యార్డులో ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు



కూకట్లపల్లిలో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు



చినగంజాం: ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి సాధించిన దివ్య వేసిన ముగ్గు



యద్దనపూడి: వింజనంపాడులో ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎస్సై రత్నకుమారి

యద్దనపూడి: తెలుగువారి అతిపెద్ద పండుగ సం క్రాంతి అద్దంకి, చీరాల, పర్చూరు నియోజకవ ర్గాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అలాగే భోగి.. కనుమలను కూడా ఆనందోత్సాహా లతో జరుపుకున్నారు. యద్దనపూడి మండలంలో రంగవల్లులతో తీర్చిదిద్దారు. ఇంటి లోగిళ్లకు మామిడి తోరణాలు కట్టి పిండివంటలు వండుకొని బంధువులతో కలిసి భుజించారు. ఎడ్లపందేలు, ముగ్గుల పోటీలు, వివిధ క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పూనూరు వేణుగోపాలస్వామి, చింతపల్లిపాడు చెన్నకేశవ స్వామి, జాగర్లమూడి ఉజ్జయినీ మహంకాళి , యద్దనపూడి వేణుగోపాలస్వామి వారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తులతో గ్రామోత్సవం నిర్వహించి అనంతరం స్థానిక చెరు వుల్లో తెప్పోత్సవం నిర్వహించారు.

కారంచేడు: పూర్వ విద్యార్థులు, స్వర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో చెస్, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ముగ్గుల పోటీలు, సైకిల్‌స్లో, బైక్ స్లో, లాంగ్‌జంప్, పరుగు పందేలు నిర్వహించారు. స్థానిక శివా లయం వద్ద రంగవల్లులు నిర్వహించారు. బహుమ తులు పంపిణీ చేశారు. బయ్యా శంకర్, కె. శివరామ ప్రసాద్, టి. లక్ష్మి, ఎస్. అనిత, ఎస్. శివకుమారి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సమాజంలో మహిళలు కేవలం కొన్ని రంగాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కారం చేడు గ్రామానికి చెందిన సినీ హీరో దగ్గుబాటి అభిరామ్ అన్నారు. మంగళవారం సాయంత్రం కారంచేడు పెదబజారు సెంటర్‌లో కాకతీయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పెద బాజరు శివాలయం, మాధవస్వా మిగుడి, వైష్ణవీదుర్గామాత ఆలయం, కట్టమల్లేశ్వర స్వామి ఆలయం, వెంకటేశ్వరస్వామిగుడి, గం గమ్మగుడి, సాయిమందిరం, సీతారామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

చినగంజాం: సంక్రాంతి పురస్కరించుకొని మండ లంలోని మున్నం వారిపాలెంలో బుధవారం ముగ్గుల పోటీని ఘనంగా నిర్వహించారు. విజేత లకు బహుమతులు అందజేశారు.

కోడిపందేల జోరు

బల్లికురవ: సంప్రదాయాలమాటున నిషేధాజ్ఞలను సైతం లెక్కచేయకుండా మూడు రోజులుగా బల్లికు రవ సంతమాగులూరు మండలాల్లో విచ్చల విడిగా కోడి పందేలు నిర్వహించారు. పోలీస్ శాఖ చూసీ చూడనట్లు ప్రేక్షకపాత్ర వహించింది. మల్లాయ పాలెం పంచాయితీలోని పాత యానాది సంఘం సమీపంలో కోడిపందేలు.. కోతముక్కాట, చిత్తుబ ొమ్మ నిర్వహిస్తున్నారు. సంతమాగులూరు మండ లంలోని చవిటిపాలెం గ్రామ సమీపంలో పందేల నిర్వహణతో ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుం టూరు జిల్లాల నుంచి తరలివచ్చారు. కూటమి నేతల కనుసన్నల్లోనే కోడి పందేలు నిర్వహిస్తు న్నారని ఆయా గ్రామాల్లోని ప్రజలు వాపోతు న్నారు. ప్రతి రోజూ 40 నుంచి 50 లక్షల రూపాయల వరకు చేతులు మారినట్లు సమాచారం . అలాగే కొణిదెన గ్రామంలో ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం, తెప్పోత్సవం నిర్వహించారు.

అద్దంకి రూరల్: మండలంలో మహిళలు రంగవ ల్లికలు వేశారు. మండలంలోని శింగరకొండ దేవస్థానం ఆధ్వర్యంలో ఏసీ తిమ్మనాయుడు సం క్రాంతి వేడుకలు నిర్వహించారు. ఎడ్ల బండ్లు ఏర్పాటు చేశారు.

జె.పంగులూరు: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మంగళవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పంగులూరులో గ్రామంలో ఉత్తరాయనము మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వామి వారి, శ్రీ వేణుగోపాల స్వామి, వీరభద్రేశ్వర స్వామి ఆయాల్లో పూజలు జరిగాయి.

చీరాల అర్బన్: సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం పట్టణంలోని వీరరాఘవస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారికి సహస్రనామార్చన అనంతరం రథంపై నగరోత్సవాన్ని నిర్వహిం చారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

మార్టూరు: బొల్లా పల్లి గ్రామంలో మహిళలకు ముగ్గులు, లెమన్ అండ్ స్పూన్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అంద జేశారు. మార్టూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వ హించి గ్రైండర్ మిక్సీ కుక్కర్లను బహుమతులుగా అందజేశారు. కోలలపూడిలో జిల్లాస్థాయి బ్యాడ్మిం టన్ పోటీలు నిర్వహించారు. మొత్తం 54 టీంలు పాల్గొనగా ఇంకొల్లుకు చెందిన ప్రఫుల్ అండ్ ఆంజ నేయులు టీం ప్రథమ స్థానంలో, వలపర్లకు చెం దిన జాన్ అండ్ కిషోర్ టీం ద్వితీయ స్థానంలో, పం గులూరుకు చెందిన కాలేషా అండ్ వలి టీంలు తృ తీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి.

సంక్రాంతి పండుగ సందర్భంగా మండలం లోని రాజుపాలెం గ్రామంలో బుధవారం తెప్పో త్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోదండ రామాలయంలోని సీతారాముల ఉత్సవ విగ్రహా లను ప్రత్యేక పూజలు అనంతరం వీధుల వెంట ఊరేగింపు నిర్వహించి అనంతరం గ్రామంలోని చెరువులో ఘనంగా తెప్పోత్సవం నిర్వహించారు.

చినగంజాం: పూజా కార్యక్రమాలతో పాటు తమ పెద్దలకు నైవేద్యాలు, బట్టలు సమర్పించే కార్య క్రమం నిర్వహించారు. చినగంజాంలోని భావన్నా రాయణ స్వామి, చిదంబరేశ్వర స్వామి ఆలయం లో ఉత్సవ విగ్రహాలకు పూజలు చేశారు. మున్నం వారిపాలెం, చినగంజాం, మూలగానివారిపాలెం గ్రామాల మీదుగా ఊరేగింపు నిర్వహించి స్థానిక బాలకోటేశ్వరాలయం వద్ద కోనేరులో తెప్పోత్సవం నిర్వహించారు.

అద్దంకి: ఆనవాయితీగా నిర్వహించే పితృ కార్యాలు, సూర్య దేవునికి పొంగలి నివేదన చేశారు. పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.



చీరాల అర్బన్: వీరరాఘవస్వామి నగరోత్సవం

బల్లికురవ: కులమతాలకు అతీతంగా జరుపుకునే పండగలో సంక్రాంతికి ఎంతో ప్రాధాన్యత ఉందని మండల సీపీఎం నాయకుడు తంగిరాల వెంకటే శ్వర్లు అన్నారు. మంగళవారం రాత్రి కూకట్లపల్లి యానాది సంఘంలో పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు.

ఇంకొల్లు(చినగంజాం): వరలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాంతినికేతన్ రోడ్డులో సుబ్బయ్య మాస్టర్ ఇంటి వద్ద వరుసగా మూడో సంవత్సరం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గోతాలాట, స్లో సైకిల్ రేస్, లెమన్ స్పూన్, మ్యూజి కల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. ఆవులమంద సుబ్బయ్య, రామకృష్ణ, కిరణ్‌కుమార్, పోతుపా లెపు శ్రీనివాసరావు, లావణ్య పాల్గొన్నారు.

వేటపాలెం: రామన్నపేట శివాలయం వద్ద ఎంప్లా యీస్ చారిటీ, శివాలయం కమిటీ సభ్యుల సహకా రంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు బహుమ తులు అందజేశారు.

రసవత్తరంగా సాగిన పొట్టేళ్ల పందేలు

పర్చూరు(చినగంజాం): సంక్రాంతి పండుగను పుర స్కరించుకొని మండలంలోని అన్నంబొట్లవారిపాలెం గ్రామంలో ఎడ్లపందాలతో పాటు పొట్టేళ్ల పందేలు జోరుగా సాగాయి. వివిధ గ్రామాల నుంచి కొమ్ములు తిరిగిన పొట్టేళ్ళు పోటీలు పాల్గొని ప్రేక్షకులను ఆకర్షిం చాయి. పోటీలను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి వేలాది మంది రైతులు, క్రీడాభిమా నులు తరలివచ్చారు. బలికురవ మండలం మల్లాయ పాలెం గ్రామానికి చెందిన పొట్టేలుకు మొదటి బహుమతి రూ. 20 వేలు, పర్చూరు మండలం వీరన్న పాలెం గ్రామానికి చెందిన పొట్టేలుకు ద్వితీయ బహుమతి రూ. 15 వేలు, మండలంలోని ఉప్పుటూరు గ్రామానికి చెందిన పొట్టేలుకు మూడో బహుమతి రూ. 10 వేలు అందించినట్లు నిర్వాహ కులు తెలిపారు. 37 సంవత్సరాలుగా గ్రామంలో ఎడ్ల పోటీలతో పాటు పొట్టేలు పందాలు సంప్రదాయ క్రీడలను కూడా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గోరం ట్ల భాస్కరరావు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సం ప్రదాయ క్రీడలు అంతరించి పోకుండా వాటిని ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.



అద్దంకి: మొదటి స్థానంలో నిలిచిన ముగ్గు



ఇంకొల్లులో బహుమతి పొందిన ముగ్గు



వేటపాలెం: రామన్నపేటలో ముగ్గులు



చినగంజాం: మున్నంవారిపాలెం సీతారామ స్వామి ఊరేగింపు



పోటీల్లో పాల్గొన్న పొట్టేళ్ళ జంట



స్వర్ణ గ్రామంలో హరిదాసుల సందడి



కారంచేడులో ముగ్గుల పోటీల్లో విజేతకు బహుమతి అందిస్తున్న అభిరాం



స్వర్ణ గ్రామంలో స్లో సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న యువత



శింగరకొండలో ఎడ్ల బండి ఏర్పాటుతో సంక్రాంతి సంబరాలు



బల్లికురవ: చవిటి పాలెంలో కోడిపందేల కోసం ఏర్పాట్లు



మార్టూరు: కోలలపూడిలో విజేతలుగా నిలిచిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు



చినగంజాం: ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులందిస్తున్న కాపులు, పెద్దలు, నిర్వాహకులు

మాయావతి సేవలు ఎనలేనివి

చీరాల రూరల్: ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుజన్ సమాజ్‌పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి సేవలు ఎనలేనివని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కా పరంజ్యోతి అన్నారు. మాయావతి జన్మదినం బుధవారం ఘనంగా నిర్వ హించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించినట్లు చెప్పారు. జగన్మోహన రావు, కాటి మార్కు, గొర్రెపాటి రవికుమార్, చిట్టి మాల సంగీతరావు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

వాకర్స్ సభ్యుల దాతృత్వం



గోవుల ఆహారం కోసం గోశాల నిర్వాహకులకు నగదు అందజేస్తున్న దాతలు

చీరాల రూరల్: చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గోవుల ఆహార నిమిత్తం దాత గుర్రం బధరీనాథ్ గోశాల అధ్యక్షుడు దేవకి సుబ్బారావుకు రూ. 11,120 అందజేశారు. అలానే మరోదాత శీరాం రమేష్ రూ. 11,116 అందజే శారు. పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ల గురుప్ర సాద్, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గోపూజ

చీరాల అర్బన్: పట్టణంలోని సంతబజారులోని నల్లగాంధీబొమ్మ వద్ద వేంచేసియున్న శ్రీ మహాల క్ష్మమ్మ మందిర ప్రాంగణంలో కనుమ పండుగ సందర్భంగా బుధవారం గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అం దించారు.

బాలబాలికలను ఆధ్యాత్మికతతో పెంచాలి

చీరాల రూరల్ : బాల, బాలికలను చిన్నతనం నుంచి చదువులు, ఆటలతోనే కాక మంచి ఆధ్యాత్మికతతో పెంచినట్లయితే మంచిపౌరులుగా మనగలుగు తారని పాస్టర్లు పేర్కొన్నారు. నిర్వహించే ఆంధ్రా ఇవాంజిలికల్ లూథరన్ సంఘం (ఏఈఎల్‌సీ) అంతర్ రాష్ట్రీయ సండేస్కూలు బాలల శిబిరం స్థానిక సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చిలో మంగళవారం ప్రారంభిం చారు. ఏఈఎల్‌సీ తూర్పు గుంటూరు సినడ్ బిషప్ కూరాకుల రత్నమోహన్, ఏఈఎల్‌సీ సెక్రటరీ చిన్నం కిషోర్‌బాబు, ఏఈఎల్‌సి ప్రథమ మహిళ ఆషాకి రణ్ పరదేశిబాబు విజేతలకు బహుమతులను అందజేశారు. చర్చి పాస్టర్లు రెవరెండ్ పిల్లి దేవదాసు, పోకూరి నానిబాబులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. చర్చి చైర్మన్ అశోక్‌కుమార్, చర్చి ట్రెజరర్ పేర్లి ఆనంద్‌బాబు తదిత రులు పాల్గొన్నారు.



చిన్నారులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న సండే స్కూలు టీచర్లు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచిన వారు సంప్రదించండి.
చీరాల డివిజన్
90101 55593 (చీరాల)
Office mail : sakshiongads@gmail.com